# ఊరూరా సంక్రాంతి సందడి

- మహిళలకు ముగ్గులు, యువతకు కబడ్డీ పోటీలు
- విజేతలకు బహుమతులు అందజేత

కొడంగల్ : విజేతలకు బహుమతులను అందిస్తున్న ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్

కొడంగల్, జనవరి 13 : భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా రంగు రంగుల రంగవల్లి చాటి చెబుతున్నదని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. శనివారం సంక్రాంతి సంబురాల్లో భాగంగా స్థానిక మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన రంగవల్లి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నది. మండలంలోని చిన్ననంది గ్రామ స్టేజీ వద్ద విజయ్ కాటన్ మిల్ నేతృత్వంలో మహిళలకు రంగవల్లి పోటీలను నిర్వహించారు. సంక్రాంతి పండుగను సూచించేలా వివిధ ఆకృతులు, ఆకర్షించే రంగులతో మహిళలు ఉత్సాహంగా ముగ్గులను వేశారు. పోటీల్లో 23మ ంది పాల్గొన్నారు. సీనియర్ ఆర్టిస్టులు, ఉపాధ్యాయులు బసవలింగప్ప, చంద్రప్ప, వెంకట్ ముగ్గుల పోటీలో న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ప్రకటించారు. విజేతలకు ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్‌తో పాటు విజయ్ కాటన్‌మిల్ సభ్యులు, పీఏసీఎస్ అధ్యక్షుడు శివకుమార్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామస్వామి, పండితులు శ్రీనివాసాచార్యులు, గోపాల్, మురారి వశిష్ట, బాలప్రకాశ్, ఆలయ ధర్మకర్తలు శ్రీనివాస్, రత్నం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**చౌదర్‌పల్లిలో..**

బొంరాస్‌పేట : మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం నిర్వహించిన మండలస్థాయి కబడ్డీ పోటీల్లో బురాన్‌పూర్‌తండా విజేతగా నిలిచింది. పోటీలకు మండలంలోని గ్రామాల నుంచి 12 జట్లు పాల్గొనగా ఫైనల్ పోరులో నాందార్‌పూర్, బురాన్‌పూర్ తండా జట్లు తలపడ్డాయి. విజేతగా నిలిచిన బురాన్‌పూర్ తండా జట్టుకు రూ.8 వేలు, నాందార్‌పూర్ జట్టుకు రూ.4 వేల నగదు బహుమతి గ్రామానికి చెందిన యువకులు అందజేశారు. ఆది, సోమవారాల్లో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని, ఇప్పటివరకు 24 జట్లు పేర్లు నమోదు చేసుకున్నాయని నిర్వాహకులు తెలిపారు. వాలీబాల్ పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

**గాజీపూర్‌లో..**

పెద్దేముల్ : మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో ఏకలవ్య ఫౌండేషన్ అంబురామేశ్వర రైతు ఉత్పత్తిదారుల సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గ్రామంలోని మహిళలు, యువతులు పాల్గొని ముగ్గులు వేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏకలవ్య ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీ బాలకృష్ణ, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరప్ప, ఎంపీటీసీ వెంకటేశ్‌చారి, డైరెక్టర్లు బిచ్చన్న, గుండప్ప, సీఈవో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ ఫైనల్ పోటీలో తలపడుతున్న బురాన్‌పూర్‌తండా-నాందార్‌పూర్ జట్లు

పెద్దేముల్ : గాజీపూర్‌లో ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు, యువతులు

## విద్యార్థులకు నవోదయ మాడల్ పరీక్ష

నవోదయ మాదిరి పరీక్షకు హాజరైన విద్యార్థులు

కొడంగల్, జనవరి 13 : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయుడు క్రాంతి కుమార్ నిర్వహించిన నవోదయ మాదిరి పరీక్షకు అనూహ్య స్పందన వచ్చింది. నవోదయ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు పరీక్షపై పూర్తి అవగాహన కల్పించే దిశగా ఉపాధ్యాయులు గత కొన్నేండ్లుగా మాదిరి పరీక్షను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం విద్యార్థులకు మాదిరి పరీక్షను నిర్వహించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పరీక్ష ఎలా ఉంటుంది.. ఏయే అంశాలపై ప్రశ్నలు వస్తాయి.. ఎలా పూర్తి చేయాలి, పరీక్షకు వెళ్లే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకుడు పండరి, ఉపాధ్యాయులు వెంకటప్ప, వెంకట్రాములుతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై శంకర్

బొంరాస్‌పేట, జనవరి 13 : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎస్సై శంకర్ అన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా మండలంలోని బొట్లవానితండాలో గిరిజన యువత నిర్వహించే క్రికెట్ పోటీలను శనివారం ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటల పోటీల్లో గెలుపు, ఓటమి సహజమని, గెలిచిన వారు గర్వపడకుండా, ఓడిన వారు నిరుత్సాహపడకుండా ఉండాలని సూచించారు. ఆటల పోటీలతో సోదర భావం పెరుగుతుందని, యువతలో శారీరక దృఢత్వం, మానసికోల్లాసం కలుగుతుందన్నారు. పోటీల్లో 30 జట్ల వరకు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మేఘ్యానాయక్, మాజీ వైస్ ఎంపీపీ దేశ్యానాయక్, కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, నర్సింహులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌బీఈఎస్‌ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

కొడంగల్, జనవరి 13 : స్థానిక శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి శనివారం తెలంగాణ రాష్ట్ర బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం (టీఎస్‌బీఈఎస్‌ఎస్) నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, కార్యదర్శి ప్రభూనాయక్, పీఏసీఎస్ అధ్యక్షుడు శివకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ

టీషర్టులను అందజేసిన కృష్ణను సన్మానిస్తున్న క్రీడాకారులు

కులకచర్ల, జనవరి 13 : చౌడాపూర్ మండలంలోని మరికల్ గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను పురస్కరించుకొని శనివారం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కృష్ణ ముదిరాజ్ క్రీడాకారులకు టీషర్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహాన్ని అందిస్తానని తెలిపారు. యువకులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి దోహద పడుతాయని పేర్కొన్నారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో జయశంకర్ యూనివర్సిటీ అధ్యక్షుడు వినయ్, సాయి ముదిరాజ్, రమేశ్, నాగేశ్, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.

NT-2580-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## గురుకులంలో వివేకానందుడి జయంతి వేడుకలు

పోటీలో బహుమతులు గెలుపొందిన విద్యార్థులు

వికారాబాద్, జనవరి 13 : పట్టణంలోని ధన్నారం స్వామి వివేకానంద గురుకులం ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ పాఠశాలలో శుక్రవారం రాత్రి స్వామి వివేకానందుడి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వేడుకల సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథులుగా సత్యశేఖర్ సురభి, అపర్ణ, యజ్ఞ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్, యజ్ఞ అధ్యక్షుడు డాక్టర్ యువ్వల్ రాజ్, చంద్రశేఖర్, వంశీ, గురుకుల పాఠశా ల ప్రిన్సిపాల్ అనురాధ హాజరయ్యారు. కార్యక్రమంలో దాదాపు 300 మంది పాఠశాల విద్యార్థులు, 300 మంది సంరక్షకులు, 100 మంది అతిథులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లోనూ రాణించాలి

కులకచర్ల, జనవరి 13 : యువత క్రీడల్లో రాణించాలని సాల్వీడ్ గ్రామ సర్పంచ్ గడుసు బాలయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని సాల్వీడ్‌లో గ్రామ యువజన సంఘాల సభ్యులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించేందుకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌లను యువజన సంఘాలకు అందిస్తున్నారన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు అన్ని విధాలుగా ఉపయోగపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు హన్మంతు, శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లాలు, యువజన సంఘాల సభ్యులు ప్రభుగౌడ్, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సాల్వీడ్‌లో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ను అందజేస్తున్న సర్పంచ్ బాలయ్య

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో భజన పోటీలు

భజన పోటీల్లో పాల్గొన్న బండవెల్కిచర్ల పండరీ భజన మండలి సభ్యులు

కులకచర్ల, జనవరి 13 : మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం భజన పోటీలు నిర్వహించారు. స్వర్గీయ కొండా మాధవరెడ్డి శతజయంతి సందర్భంగా చేవెళ్ల పార్లమెంటు స్థాయి భజన పోటీల్లో భాగంగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కులకచర్ల మండలంలోని బండవెల్కిచర్ల గ్రామ పండరీ భజన మండలి సభ్యులు, గండీడ్ మండలం చిన్నవార్వాల్‌కు చెందిన అందెల భజన సభ్యులు తమ ప్రతిభను కనబర్చారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని కోఆర్డినేటర్ రాంచంద్రయ్య తెలిపారు. కార్యక్రమంలో కులకచర్ల సర్పంచ్ సౌమ్యావెంకట్‌రాంరెడ్డి, బండవెల్కిచర్ల ఎంపీటీసీ జ్యోతి, నాగేశ్వర్‌రావు, భజన న్యాయ నిర్ణేతలు రాజు, విశ్వనాథం, భజన భక్తులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ రాములోరి అక్షింతలు పంపిణీ



పరిగి : రాపోల్‌లో అక్షింతలకు ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



దోమ : లింగన్‌పల్లిలో అక్షింతలను పంపిణీ చేస్తున్న యువకులు

పరిగి, జనవరి 13 : అయోధ్య శ్రీరాములోరి పూజిత అక్షింతల పంపిణీ కార్యక్రమం మండలంలోని రాపోల్, మిట్టకోడూర్ గ్రామాల్లో నిర్వహించారు. శనివారం ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో అక్షింతలకు ప్రత్యేక పూజలు చేసి, అనంతరం ఇంటింటికీ వెళ్లి అందజేశా రు. కార్యక్రమాల్లో జగదీశ్వర్, వెంకటరమణ, పెంటయ్యగుప్తా, ఈశ్వరయ్య, వీరభద్రయ్య, నర్సింహారెడ్డి, రామభక్తులు తదితరులు పాల్గొన్నారు.

**లింగన్‌పల్లిలో..**

దోమ : మండల పరిధిలోని లింగన్‌పల్లికి అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ చంద్రుడి పూజిత అక్షింతలకు గ్రామంలోని హనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువకులు ఊరేగింపుగా ఇంటింటికీ వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువకులు రవి, శ్రీనివాస్, మహిపాల్, దస్తయ్య, రాము, జైపాల్ పాల్గొన్నారు.

**రాంరెడ్డిపల్లిలో..**

కులకచర్ల : అయోధ్య శ్రీరాముడి అక్షింతలను శనివారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లిలో హిందూ ఉత్సవ సమితి సభ్యులు ఊరేగించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు, రాంరెడ్డిపల్లి ఉపసర్పంచ్ దామోధర్‌రెడ్డి, గ్రామ పెద్దలు యాదయ్య, గోపాల్, లక్ష్మయ్య, రాంరెడ్డి, రాదయ్య, శ్రీనివాస్, మల్లయ్య, కేశవులు, గ్రామస్తులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

కులకచర్ల : రాంరెడ్డిపల్లిలో..

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలివ్వండి

మాట్లాడుతున్న ఎస్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి ఎండీ షఫీ

కొడంగల్, జనవరి 13 : రాష్ట్రంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న 22.500 మంది ఉద్యోగులకు నవంబర్, డిసెంబర్ నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఎస్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి ఎండీ షఫీ డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పని చేస్తున్న ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు అందకపోవడంతో ఆర్థికంగా, మానసిక ఒత్తిడులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ సమయంలో వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ, చిన్నారుల ఫీజులు, వృద్ధ తల్లిదండ్రుల ఆరోగ్య సమస్యలు తదితర కారణాలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## నిషేధిత చైనా మాంజాల పట్టివేత

వికారాబాద్, జనవరి 13 : ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌చార్జి ఎస్సై ప్రశాంత్ వర్ధన్, పోలీసు సిబ్బందితో వికారాబాద్ పట్టణంలో శనివారం గాలిపటాల దుకాణాలపై దాడులు చేశారు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు పట్టణంలోని మహాశక్తి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసుకున్న దినేశ్, రాంబాబు పతంగి షాపుల్లో తనిఖీలు చేశారు. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాలు 6, పెద్ద చరకాలు 20, చిన్న చరకాలు 30, లూస్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పూడూరు, జనవరి 13 : ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చన్గోముల్ పోటీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై గిరి తెలిపిన వివరాలు... పూడూరు మండలం సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన సాయి (29) వేరే ఊరి నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తున్నాడు. ఇదే మండలానికిలోని చెందిన మరో వ్యక్తి పరిగి నుంచి తిర్మలాపూరుకు బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్-బీజాపూర్ హైవే రోడ్డు సోమన్‌గుర్తి స్టేజీ వద్ద రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో సాయికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పరిగి దవాఖానకు తరలించగా అక్కడి వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య అనిత, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రేషన్ దుకాణాలను సక్రమంగా నడిపించాలి

రేషన్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న చంద్రశేఖర్,కళమ్మ రాజు, పద్మ పాండు

కందుకూరు. జనవరి 13 : డీలర్లు రేషన్ దుకాణాలను సక్రమంగా నడిపించాలని పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఆకులమైలారం గ్రామంలో సర్పంచ్ గొరిగే కళమ్మ రాజు, ఎంపీటీసీ అచ్చన పద్మ పాండులతో కలిసి రేషన్ దుకాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ నందీశ్వర్, మాజీ ఎంపీటీసీ సురేశ్,మాజీ ఉప సర్పంచ్ పొన్న అంజయ్య, సభ్యులు అచ్చన మల్లయ్య, మహేందర్, వీరేశ్, రాజేందర్‌రెడ్డి, యాదయ్య, నర్సింహ, సురేందర్, నరేశ్, అచ్చన పాండు, జంగయ్య, వెంకటేశ్, సత్తయ్య, మైసయ్య, నవాజ్, భాను, రమేశ్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

Telangana Today

FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 91827 77665

తాండూర్/కొడంగల్ : 80966 77668

ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

PUBLIC BE AWARE

The members of general public are hereby put to notice about the pending litigation before the Hon'ble Supreme Court of India in SLP Nos. 12025/2022, 19022/2022, 13845/2022 and 19024/2022, arising out of Order 7 Rule 11 CPC, applications filed by the Defendants in the suit, OS. 422/2019 on the file of VI Additional District Judge, Ranga Reddy District at Kukatpally.

Our clients Mrs. Nafees Khan, Mr. Mohd. Raza Khan, Sayeeda Ahmed, Dr. Shahida Asad and Mrs. Anees Nurullshah Makandar being legal heirs of late Shareefunnisa Begum and late Hasan Ali Khan were constrained to file the said suit OS. 422/2019 seeking the reliefs of declaration, declaring the various documents executed in favour of V. Madan Mohan Rao, T. Ravi, Y. Anthi Reddy, K. Sridhar Reddy, M.A. Shareef, V. Radhakrishna, C.V. Krishna Rao and others as having become null and void, inoperative and unenforceable in law relating to land admeasuring Ac. 3-35 gts in Sy.No. 68/D and Ac. 7-31 gts in Sy.No. 70/B of Madhapur Village, Serlingampally Mandal, R.R. District.

While the injunction petition filed by our clients in the said suit, being I.A.No.2039/2019 restraining the above mentioned individuals from alienating / transferring the said property or any portion thereof, (which is still pending) the said defendants have sought for rejection of the plaint by filing applications under Order 7 Rule 11 CPC. On due contest, the said applications were dismissed vide orders dated 04.09.2021. Aggrieved by the same, the above mentioned defendants have preferred Civil Revision Petitions before the Hon'ble High Court of Telangana and the said CRPs were also dismissed on merits vide orders dated 28.04.2022.

Aggrieved by the same, the defendants have filed the above mentioned Special Leave Petitions which are pending before the Hon'ble Supreme Court of India. Pending the same, the Hon'ble Supreme Court had directed not to take further steps in the suit vide orders dated 17.09.2022. While so, in violation of the spirit of the order of the Hon'ble Supreme Court, Y. Anthi Reddy, K. Sridhar Reddy have created fraudulent registered Gift Settlement Deeds under Document Nos. 65/2024 to 68/2024, 218/2024 to 221/2024, 20590/2023, 20591/2023, 20746/2023 to 20748/2023, 21058/2023 to 21061/2023 and 21238/2023 to 21241/2023 by misrepresenting the relevant facts and by suppressing the proceedings pending in O.S.No. 422/2019 as well as the above mentioned Special Leave Petitions before the Hon'ble Supreme Court of India in favour of their brother/father-in-law Y. Jaihind Reddy.

This is to bring to the notice of the members of general public that Y. Anthi Reddy and K. Sridhar Reddy themselves have no right, title, claim or interest in the subject lands, as Mrs. Anees Nurullasha Makandar and others have not executed any registered deed of transfer in their favour and the subject controversy is pending in O.S. No. 422/2019 as well as in Special Leave Petitions before the Hon'ble Supreme Court of India. They therefore have no authority to execute any such Gift Settlement Deeds in respect of the same. The said Gift Settlement Deeds fraudulently refer to registered final decree in O.S.No. 42/1962 (allegedly registered as Document No. (-) 2 of 2017. The said document is concerning the right of other legal heirs of late Mohd. Nawaz Jung and has absolutely no concern to the subject lands. It is apparent, in view of the execution of the above mentioned fraudulent Gift Settlement Deeds that Y. Jaihind Reddy, in collusion with Y. Anthi Reddy and K. Sridhar Reddy, would now mislead members of general public, to create further third party interest in respect of the subject lands, based on the same.

It is in the above circumstances that this "Public Be Aware" precaution notice is issued in the interest of the members of general public, to not to deal with the said Y. Jaihind Reddy or Y. Anthi Reddy and K. Sridhar Reddy in respect of the said lands, and or enter into any transaction in that respect, as the matter is admittedly subjudice as above.

Transactions if any entered into in spite of this caution notice, shall naturally be construed to be, not bonafide transactions and nonest in law.

**Sd/- M. NARSIMHA REDDY**, ADVOCATE
GANU & CO
201-202,3-5-874/A, Vipanchi Estates, Hyderguda, Hyderabad-500029